భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం

1. మార్కు ప్రశ్నలు

1. మౌంట్ బాటన్ ప్రణాళికను గురించి రాయండి?

జ।। 1947లో వైశ్రాయి లార్డ్ మౌంట్ బాటన్ ప్రతిపాదించిన ప్రణాళికని మౌంట్ బాటన్ ప్రణాళిక అంటారు. దీని ప్రకారం దేశ విభజన జరిగింది.

2. భారతదేశంలో వందేమాతర ఉద్యమం ఎందుకు ప్రారంభమైంది?

జ।। 1905లో లార్డ్‌కర్జన్, బెంగాల్‌ను విభజించినందుకు ప్రతిస్పందనగా వందేమాతర ఉద్యమం ప్రారంభమైంది.

3. 'రౌలత్ చట్టం' అంటే ఏమిటి?

జ।। ఏ వ్యక్తినయినా నేర విచారణ లేకుండా జైలులో పెట్టడాన్ని రౌలత్ చట్టం అంటారు.

4. పోలీసు చర్య ద్వారా భారత యూనియన్‌లో విలీన మైన రాజ్యం ఏది?

జ।। హైదరాబాద్

5. శాసనోల్లంఘన ఉద్యమం (లేదా) ఉప్పు సత్యాగ్రహం (లేదా) దండియాత్ర ఎప్పుడు మొదలైంది?

జ।। 1930 మార్చి 12

6. వందేమాతర గీతాన్ని రచించింది ఎవరు?

జ।। బంకించంద్ర ఛటర్జీ

7. క్విట్ ఇండియా ఉద్యమం ఎప్పుడు మొదలైంది?

జ।। 1942 సం।।ఆగస్ట్ లో

8. హోం రూలు ఉద్యమం అంటే ఏమిటి?

జ।। భారతదేశానికి స్వపరిపాలన కావాలని 1916లో అనిజిసెంట్ ప్రారంభించిన ఉద్యమం.

9. భారత జాతీయ కాంగ్రెస్ స్థాపకుడు?

జ।। ఏ.ఓ.హ్యూమ్

10. భారత జాతీయ కాంగ్రేస్ మొదటి అధ్యక్షుడు?

జ।। ఉమేష్ చంద్ర బెనర్జీ (W. C బెనర్జీ)

2. మార్కుల ప్రశ్నలు

1. ఉప్పు సత్యాగ్రహం గురించి రాయండి? ఈ ఉద్యమంలోని రెండు ప్రధాన ఘట్టాలని వివరించండి?

జ।। – గాంధీజీ 1930 మార్చి 12వ తేదీన శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించారు

– గాంధీజీ తన 78 మంది అనుచరులతో సబర్మతీ ఆశ్రమం నుంచి బయలుదేరి గుజరాత్

సముద్ర తీరంలోని దండి అనే గ్రామం వరకూ సుమారు 200 మైళ్ళు నడిచారు. దీన్నే దండిమార్చ్ అంటారు.

- గాంధీజీ ఆయన అనుచరులు ఉప్పు చట్టాలను ఉల్లంఘించి ఉప్పును తయారు చేశారు. అందువల్ల ఈ ఉద్యమానికి ఉప్పు సత్యాగ్రహం అని పేరు వచ్చింది.
- గాంధీజీతో పాటు వేల మందిని జైళ్ళలో ఉంచడం జరిగింది.

2. భారతదేశంలో జాతీయ చైతన్యం పెంపొందించడానికి దోహదం చేసిన అంశాలు ఏవి?

జ॥ భారతీయుల్లో జాతీయ చైతన్యం పెంపొందడానికి తోడ్పడిన అంశాలు:

1. ఆంగ్ల విద్యా ప్రభావం.
2. బ్రిటీష్ వారి ఆర్థికపర దోపిడి.
3. సామాజిక మత సంస్కరణోద్యమాలు.
4. ఆధునిక రవాణా, కమ్యూనికేషన్ల అభివృద్ధి.
5. భారతీయ పత్రికల అభివృద్ధి.
6. రాజకీయ సంస్థల ఏర్పాటు.

3. 'డ్రైన్' సిద్ధాంతాన్ని వివరించండి?

జ॥ బ్రిటిషు పాలకులు భారతదేశ ఆర్థిక వనరుల్ని దోచుకునే విధానమే డ్రైన్ సిద్ధాంతం. భారత ముడి పదార్థాలను ఇంగ్లాండుకు తరలించి అక్కడ తయారైన వస్తువుల్ని భారత మార్కెట్లల్లో అమ్మేవారు. దానివల్ల అధిక లాభాలను అర్జించారు.

- దీనివల్ల భారతదేశంలో ఎటువంటి పరిశ్రమలు అభివృద్ధి చెందలేదు. ఈ ఆర్థిక పరమైన దోపిడీని డ్రైన్ సిద్ధాంతం వివరిస్తుంది. దీన్ని వివరించింది దాదాబాయ్ నౌరోజీ.

4. భారతదేశంలో సహాయ నిరాకరణ ఉద్యమం గురించి రాయండి?

జ॥
- 1919లో జులియన్ వాలాబాగ్ దురంతం తర్వాత గాంధీజీ 1920లో సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించాడు.
- ఈ ఉద్యమంలో భాగంగా భారతీయులు శాసన సభలను, న్యాయస్థానాలను, పాఠశాలలను బహిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు మూత బడ్డాయి.
- విదేశీ వస్త్రాలను బహిష్కరించారు. ఖద్దరు ధారణ ప్రారంభమైంది.
- 1922 ఫిబ్రవరి 5న చౌరీచౌరా సంఘటన గాంధీ చాలా తీవ్రంగా పరిగణించి ఉద్యమాన్ని నిలిపివేశాడు.

5. సైమన్ కమీషన్ గురించి రాయండి?

జ।। 1927లో బ్రిటీష్ ప్రభుత్వం రాజ్యాంగ సవరణ సూచన కోసం సర్ జాన్ సైమన్ నాయకత్వంలో 7గురు సభ్యుల కమిటీని భారతదేశానికి పంపింది. అందులో ఒక్క భారతీయుడికీ ప్రాతినిధ్యంలేదు. అందువల్ల భారతీయులు ఈ కమీషన్‌ను తిరష్కరించారు. 'సైమన్ గో బ్యాక్' అంటు నినాదాలతో వ్యతిరేకించారు.

4. మార్కుల ప్రశ్నలు

1. భారతదేశంలో జాతీయ చైతన్యం పెంపొందడానికి దోహదం చేసిన అంశాలను వివరించండి?

జ।। 19వ శతాబ్దర చివరి భాగం నుంచి మనదేశంలో జాతీయ చైతన్యం కలగడానికి కారణాలు:

- **ఆంగ్లవిద్య:** బ్రిటీషు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆంగ్లవిద్య ప్రజాస్వామ్య సమాఖ్య భావాలతో ప్రజలను సంఘటిత పరచింది.
- **రాజకీయ పర ఏకీకరణ:** తామందరు కలిసి ఆంగ్లేయులను తరిమివేయాలనే భావన భారతీయుల్లో కలిగింది.
- **ఆర్థికపర దోపిడీ:** బ్రిటీష్ వారు భారతదేశ ఆర్థిక వనరుల్ని దోచుకోవడం వల్ల ఆర్థిక పరమైన నష్టానికి గురవుతున్నామని ప్రజలు గ్రహించారు.
- **సామాజిక – మత సంస్కరణోద్యమాలు:** బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం, దివ్యజ్ఞాన సమాజం. రామకృష్ణ మిషన్ వంటివి సమాజంలోని అంధ విశ్వాసాల్ని తొలగించాయి.
- **ఆధునిక రవాణా, కమ్యూనికేషన్లు:** ఇవి ఆంగ్లేయుల దోపిడీ విధానం ఏ విధంగా జరుగుతోందో తెలియజేశాయి. పైగా భారతీయుల్లో భావ సమైక్యతకు కృషి చేశాయి.
- **వార్తా పత్రికలు:** అమృత బజార్ పత్రిక, కేసరి, వలరాదా, ది హిందూ, ఇండియన్ మిర్రర్ మొదలైన పత్రికలు జాతీయ చైతన్యాన్ని వృద్ధి చేశాయి.
- **తొలి రాజకీయ సంస్థలు:** 1885లో కాంగ్రెస్ ఏర్పాటుకు ముందు బ్రిటిషు ఇండియన్ అసోషియేషన్, ముంబాయి అసోషియేషన్, మొదలైన సంస్థలు భారతీయుల్లో జాతీయభావాన్ని కలిగించాయి.
- ప్రజల్లో కలిగిన స్వాతంత్ర్య కాంక్ష, ఇతర దేశాల్లోని జాతీయోద్యమాల విజయాలు, ప్రముఖులు రచించిన గ్రంథాలు భారతీయుల్లో జాతీయ చైతన్యాన్ని కలిగించాయి.

2. భారతదేశ జాతీయోద్యమంలో 'వందేమాతర ఉద్యమం' ప్రాముఖ్యత ను వివరించండి?

జ।। - 1905లో వైస్రాయిగా ఉన్న లార్డ్ కర్జన్ పరిపాలనా సౌలభ్యం పేరిట బెంగాల్ విభజనకు పూనుకొన్నాడు.

- తూర్పు బెంగాల్, అస్సాంలను ఓ రాష్ట్రంగాను, బీహార్, ఒరిస్సా లను వేరే రాష్ట్రంగాను

చేసేందుకు ఉతర్వులు జారీచేశాడు. దీని ముఖ్య ఉద్దేశం బెంగాల్‌లో పెరుగుతున్న జాతీయ వాదాన్ని అణచటమే.

- ఈ విభజనకు వ్యతిరేకంగా 1905 ఆగస్ట్ 7న వందేమాతర ఉద్యమం ప్రారంభమైంది.
- బంకించంద్ర ఛటర్జీ రాసిన వందేమాతర గేయం దేశభక్తిని ప్రబోధించింది.
- ఉద్యమంలో భాగంగా కలకత్తాలో హర్తాళ్ జరిగింది.
- విదేశీ వస్తు బహిష్కరణ, విదేశీ వస్త్ర దహనం, ఖద్దరు ధారణ ఈ ఉద్యమంలోని భాగాలు.
- ఉద్యమాన్ని బ్రిటిషు పాలకులు తమ దమననీతితో అణచివేశారు. నాయకుల్ని బంధించారు.
- ప్రజలు బ్రిటిషు వారి కఠిన చర్యలకు తట్టుకోలేక పోయారు. ఉద్యమం సద్దుమణిగింది. ఆంగ్లేయుల దుర్నీతి బట్టబయలయింది. అయినా జాతీయోద్యమంలో వందేమాతర ఉద్యమం ఓ ప్రథమ ఘట్టం.

3. భారత స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ నిర్వహించిన పాత్ర ఏమిటి?

జ।। 1920 నుంచి 1947 వరకు ఉన్న కాలాన్ని స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ యుగం అంటారు.

- భారతదేశ స్వాతంత్ర్య నాయకుడు గాంధీజీ. అతడు 1920లో స్వరాజ్య సంపాదన కోసం సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రవేశ పెట్టాడు.
- 1922లో ఉత్తరప్రదేశ్‌లోని చౌరీచౌరా అనే గ్రామం వద్ద ఉద్యమం హింసాయుతంగా మారడంతో ఉద్యమాన్ని నిలిపివేశాడు.
- 1927 సైమన్ కమీషన్ రాకను నిరసిస్తూ గాంధీ పిలుపునిచ్చాడు.
- 1930 లో ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించి, శాసనోల్లంఘన ఉద్యమ సందర్భంగా జైలు శిక్షను అనుభవించాడు.
- 1930 మార్చి 5న గాంధీ – ఇర్విన్ తో ఒడంబడిక చేసుకుని రెండో రౌండ్ టేబుల్ సమావేశంలో పాలొన్నాడు.
- 1942లో క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించిన గాంధీజీ 'చేయండి (లేదా) చావండి' అనే నినాదాన్ని ఇచ్చారు.
- హరిజనోద్ధరణ, విదేశీ వస్తు బహిష్కరణ, ఖద్దరు ధారణకు పిలుపునిచ్చారు.
- అహింసాయుతంగా పోరాటాలు కొనసాగించి స్వరాజ్యాన్ని సంపాదించారు.
- స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర వహించి గాంధీజీ 'జాతిపిత' గా చిరస్మరణీయుడైనాడు

4. భారతదేశంలో సహాయ నిరాకరణ ఉద్యమం గురించి రాయండి?

జ।। – 1919లో జులియన్ వాలాబాగ్ దురంతాల అనంతరం గాంధీజీ 1920 ఆగస్టులో సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించాడు.

- గాంధీజీకి సహకరించాలని కాంగ్రెస్ తీర్మానించింది.

- ప్రభుత్వంలో స్వచ్ఛందంగా సంబంధాలను తెంచుకోవడం, పన్నుల చెల్లింపు నిరాకరణ ఈ ఉద్యమంలో భాగాలు.
- న్యాయస్థానాలను బహి ష్కరించడం, పాఠశాల లను బహిష్కరించడం, శాసనసభలను త్వజించడం ఈ ఉద్యమంలోని ముఖ్యా ంశాలు.
- ఈ ఉద్యమానికి విధివిధానాలను సమకూర్చడానికి బాలగంగాధర తిలక్ స్వరాజ్ నిధిని ప్రారంభించి చందాలు వసూలు చేశాడు.
- దేశం మొత్తం మీద భారీ ఎత్తున విదేశీ వస్త్రాలను తగులబెట్టారు. ఖద్దరు ధారణ స్వతంత్ర చిహ్నమైనది.
- దేశం నలుమూలలా ఉద్యమం విస్తరించింది. ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోయాయి.
- 1922లో ఉత్తర ప్రదేశ్‌లోని చౌరీచౌరా గ్రామంలో ఉద్యమకారులు 22 మంది పోలీసులను సజీవ దహనం చేశారు.
- దీంతో ఉద్యమం హింసాయుతంగా మారుతోందని,గాంధీజీ వెంటనే సహాయ నిరాకరణ ఉద్యమాన్ని నిలిపివేశాడు.

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. **భారత జాతీయకాంగ్రెస్ మొదటి అధ్యక్షుడు**

   ఎ) గాంధీ బి) W.C.బెనర్జీ సి) తిలక్ డి) నెహ్రూ

2. **మితవాదుల నాయకుడు**

   ఎ) తిలక్ బి) గాంధీ సి) గోఖలే డి) గోవిందరనడే

3. **వందేమాతర ఉద్యమం జరిగిన సం॥**

   ఎ) 1905 బి) 1910 సి) 1915 డి) 1920

4. **అనీబిసెంట్ ఏ దేశస్థురాలు**

   ఎ) ఇంగ్లాండు బి) హాలెండు సి) ఇండియా డి) ఐర్లాండు

5. **హోమ్‌రూలు ఉద్యమం ప్రారంభించింది**

   ఎ) తిలక్ బి) గోఖలే సి) అనిబిసెంటు డి) నెహ్రు

6. **గాంధీజీ ఉప్పుసత్యగ్రహం నిర్వహించిన ప్రదేశం**

   ఎ) పూణే బి) ముంబాయి సి) చెన్నై డి) దండి

7. **క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమైన సం॥**

   ఎ) 1940 బి) 1942 సి) 1943 డి) 1945

8. **ముస్లింలీగ్ పార్టీ స్థాపించిన సం॥**

   ఎ)1942 బి) 1905 సి) 1906 డి) 1927

9. అమృతబజార్ పత్రిక సంపాదకుడు.

ఎ) తిలక్ బి) గోఖల్ సి) శిశిరకుమార్‌ఘోష్ డి) నెహ్రూ

10. రౌలత్ చట్టం చేసిన సం॥

ఎ) 1919 బి)1920 సి)1915 డి)1925

11. డ్రైన్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది.

ఎ) నెహ్రూ బి) గాంధీ సి) దాదాబాయ్‌నౌరోజీ డి) గోఖలే

12. దేశబంధు బిరుదు

ఎ) పటేల్ బి)తిలక్ సి) అంబేద్కర్ డి) చిత్తరంజన్‌దాస్

13. గాంధీజీ రాజకీయగురువు

ఎ) గోఖలే బి) తిలక్ సి) నౌరోజీ డి) అనీబిసెంట్

14. I.N.A ని నడిపింది.

ఎ) మోహన్‌సింగ్ బి) నేతాజీ సి) గాంధీ డి) నెహ్రు

15. సైమన్ కమిషన్‌ని నియమించిన సం॥

ఎ) 1928 బి) 1929 సి) 1927 డి) 1930

ఖాళీలని పూరించండి

1. చౌరీచౌరా సంఘటన జరిగిన సం॥ .....
2. గణేష్ ఉత్సవాలు ప్రారంభించింది.....
3. ''లోకమాన్య'' గా ప్రసిద్ధుడైన వ్యక్తి .....
4. I.N.A పూర్తి రూపం .....
5. శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభమైన సం॥.....
6. 1866లో తొలి రాజకీయ సంఘాన్ని స్థాపించినది.....
7. 1909 ఇండియన్ కౌన్సిల్ చట్టాన్ని ..... అంటారు.
8. వందేమాతర గీత రచయిత.....
9. భారత జాతీయ సైన్యాధిపతి (INA) .....
10. పోలీసు చర్యద్వారా HYD వీలీనమైన రాజ్యం.....
11. ..... చట్టం ద్వారా ప్రావిన్సుల్లో ద్వంద్వపాలన ప్రవేశపెట్టారు.
12. ..... చట్టం ద్వారా ప్రావిన్సుల్లో స్వయం ప్రతిపత్తిని ప్రవేశపెట్టారు.
13. భారతరాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడు .....
14. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తి .....
15. 'ది' హిందూ పత్రిక సంపాదకుడు .....

16. కేసరి, మరాఠా పత్రికల సంపాదకుడు .....
17. బెంగాల్ విభజన అమలులోనికి వచ్చిన సం॥ .....
18. ''పంజాబ్ నవజవాన్ భారత సభ'' అనే తీవ్రవాదసంస్థను ప్రారంభించింది.....
19. ..... ప్రణాళిక ఆధారంగా ఇండియా విభజన జరిగింది.
20. భారతజాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకుడు .....
21. 1929లో లాహోర్ సమావేశంలో నెహ్రూ ప్రకటించిన లక్ష్యం.....
22. భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించిన సం॥ .....

జవాబులు

1. 1922 2. తిలక్ 3. తిలక్ 4. భారత జాతీయసైన్యం (Indian National Army)
5. 1930 6. దాదాబాయ్ నౌరోజి 7. మింటోమార్లేసంస్కరణలు 8. బంకించంద్రఛటర్జీ
9. నేతాజీ సుబాష్ చంద్రబోస్ 10. HYD 11. 1919 12. 1935 13. అంబేద్కర్
14. పొట్టి శ్రీరాములు 15. సుబ్రమణ్య అయ్యర్ 16. తిలక్ 17.1905 Oct 16
18. భగత్‌సింగ్ 19. మౌంట్ బాటన్ 20. ఏ.ఓ. హ్యూమ్ 21. సంపూర్ణ స్వరాజ్యం 22.1885

జతపరచండి:

1.	అమృత బజార్‌పత్రిక	( )	A) జనరల్ డయ్యర్
2.	చేయండి లేదా చావండి	( )	B) తిలక్
3.	బెంగాల్ విభజన	( )	C) శిశిరకుమార్‌ఘోష్
4.	లోకమాన్య	( )	D) గాంధీజీ
5.	జులియన్ వాలాబాగ్ ఉదంతం	( )	E) లార్డ్ కర్జన్

జవాబులు

1 – C 2 – D 3 – E 4 – B 5 – A

2.

1.	కేసరి, మరాఠా	( )	A) వందేమాతర ఉద్యమం
2.	దివ్యజ్ఞాన సమాజం	( )	B) బంకించంద్ర చటర్జీ
3.	వందేమాతరం గేయం	( )	C) ఏ.ఓ. హ్యూమ్

4. భారత జాతీయ కాంగ్రేస్ ( ) D) అనీబిసెంట్
5. బెంగాల్ విభజన ( ) E) తిలక్

జవాబులు

1 – E 2 – D 3 – B 4 – C 5 – A

3.

1. క్విట్ ఇండియా ఉద్యమం ( ) A) 1949
2. స్వరాజ్ నిధి ( ) B) 1919
3. రౌలత్ చట్టం ( ) C) 1930/గాంధీజీ
4. ఉప్పు సత్యాగ్రహం ( ) D) ఉక్కుమనిషి
5. సర్దార్ వల్లభాయ్‌పటేల్ ( ) E) 1942
6. మౌంట్ బాటన్ పథకం ( ) F) తిలక్

జవాబులు

1 – E 2 – F 3 – B 4 – C 5 – D 6 – A